

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 1 | అక్టోబర్ | 2025 | పేజీలు : 18





అభ్యర్థిత్వం ఖరారు కోసం యత్నాలు

కలిసొచ్చిన వారి ఇళ్లల్లో సందడి

# చేజిక్కేనా...!

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. జెడ్పిటీసీ , ఎంపిటీసీ రిజర్వేషన్లు ఖరారు కావడం తో ఇక అభ్యర్థిత్వం ఖరారు చేసుకునేందుకు ఆశావహులు సమాయత్తమవుతున్నారు. రిజర్వేషన్ తమకు అనుకూ లంగా వచ్చిన మండల నేతలు ఇప్పటికే అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకునే దిశగా పావులు కదుపుతున్నారు. తమ పార్టీ పెద్దలను మచ్చిక చేసుకునే పని మొదలు పెట్టారు. అన్న... ఈ సారి రిజర్వేషన్ మన సైడే వచ్చిందన్న.... జర ఇప్పుడైన మమ్మల్ని సూడాలిగ అంటూ తమ అభ్యర్థిత్వాన్ని ముందు పెడుతున్నారు మిగతా 2లో..

## సర్పంచ్ లు లేక గ్రామాలన్నీ వల్లకాడు అయిపోయాయి



ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారనే నమ్మకం కూడా లేదు

పోటీ చేద్దాం అనుకునేవారు తొందరపడి పైసలు ఖర్చు చేయకండి

42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తాం అని ప్రభుత్వం ముందుకు వచ్చి చెప్పగలదా ? స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి అనేక సార్లు చెప్పినం

ఎంత మొత్తుకున్న ప్రభుత్వం చెవిటోడి చెవిలో శంఖం ఊదినట్లుగా వ్యవహరించింది

మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

2 లో



5 లో

దుర్గ గా దర్శనం ఇచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

## క్రీడలు లేని.. క్రీడా ప్రాంగణాలు!



6 లో

పేరుకే బోర్డులు.. మారేనా స్థితిగతులు?

మైదానాల్లో పిచ్చిమొక్కలదే రాజ్యం

ఆటల వేదికలు.. పశువుల మేతలకు లక్షల వ్యయం.. వినియోగం శూన్యం

సౌకర్యవంతంగా ఉంటే దసరా సెలవుల్లో యువతకు పనికొచ్చేవి వినియోగంలోకి తీసుకురావాలని క్రీడాకారుల వేడుకోలు

పునరుద్ధరణ చర్యలు చేపడుతాం ఎంపీఓ రాంప్రసాద్



2 లో

గంగను చేరిన గౌరమ్మ..

## ముగిసిన పూల సింగిడి

ములుగులో వైభవంగా బతుకమ్మ వేడుకలు

తోగుంట వద్ద మహిళలతో కలిసి ఆడిపాడిన మంత్రి సీతక్క

ఇనుగుర్తి మండలానికి తెలంగాణ

## ప్రభుత్వం దసరా కానుక

మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జీవో జారీ



6 లో

మద్యం మత్తులో భార్యను

## కడ తేర్చిన భర్త

పండుగ వేళ విషాదం



6 లో



## కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు

గణపురం, రూరల్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శుక్ల అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకం త్రివేణి సంగమ జలాభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కమిటీ సభ్యులు రౌతు కిషోర్,రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేజిక్కేనా...!

మొదటి పేజీ తరువాయి..

తమ ఓటు బ్యాంకు, పరపతి, కులం లెక్కలన్ని ముందు వేసుకొని తమ కే అవకాశం దక్కేలా చూసుకుంటున్నారు.

**అభ్యర్థిత్వం ఖరారు కోసం యత్నాలు...**

మహిళ రిజర్వేషన్లు వచ్చిన స్థానాల్లోనే పోటీ ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. సగం స్థానాలతో పాటు మిగిలిన జనరల్ స్థానాల్లోనూ పోటీ చేసే అవకాశం ఉండటంతో ఈ సారి పరిషత్ పోరులో మహిళలదే అధిపత్యం కనిపిస్తుందనే వ్యాఖ్యలు రాజకీయ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. మహిళ రిజర్వేషన్ వచ్చిన స్థానాల్లో ఎవరిని బరిలో నిలుపాలనే దానిపైనే చర్చలు మొదలయ్యాయి. మండల స్థాయిలో కార్యకర్తలతో పాటు ఇంట్లో అమ్మానాన్నలు, భార్య పిల్లలు, దగ్గరి బంధువులతోనూ అప్పుడే మంతనాలు మొదలు పెట్టారు. అమ్మ ను పోటీ చేయించాలా , భార్యను బరిలో దింపాలా , లేక చదువు కున్న బిడ్డనే అభ్యర్థిగానిలుపాలా అన్న అలోచలకూ పదును పెడుతున్నారు.

**ఒకే దఫా ఎన్నికలు...**

గతానికి భిన్నంగా రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థలకు ఒకే సారి ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో అశావహులు ఒక్కసారిగా ఎన్నికల బరిలో నిలిచేందుకు రంగం సిద్ధం చేసుకుం టున్నారు. ఎంపిటిసి , జెడ్పిటీసీ ఎన్నికలు పార్టీ పరంగా జరుగుతుండగా స ర్పంచ్ , వార్డు సభ్యుల ఎన్నికలు పార్టీ రహితంగా సాగుతాయి. ఈ నేప థ్యంలో ఒకే సారి అటు ఎంపిటిసి, సర్పంచ్ అభ్యర్థులను ఆ పార్టీ నేతలు ఎంపిక చేయాల్సి వస్తుంది. రెండు వేరు వేరుగా నోటిఫికేషన్ వస్తే ఆయా పార్టీ లకు కొంత సమయం దొరికి అభ్యర్థుల ఎంపిక సులభవంగా ఉం డేది కానీ ఇప్పుడు ఏక కాలంలో ఎన్నికలు రావడంతో ఒక్క ఊరిలో ఎంపిటిసి అభ్యర్థిని , సర్పంచ్ అభ్యర్థిని , మండల స్థాయి లో జెడ్పిటిసి అభ్యర్థిని, మళ్లీ గ్రామ స్థాయి లో వార్డు సభ్యులను ప్యానల్ గా నిలపాల్సిన పరిస్థితి రావడంతో ఆశావహులు తమ నేతలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు షురు చేస్తుఎన్నికల బరిలో నిలిచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

## జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు గురుకుల విద్యార్థి




స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 25 నుండి 27 వరకు జనగాంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్ 19 ఇయర్స్ ఫుట్ బాల్ టోర్నమెం టులో స్టేష న్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమం గురు కుల కళాశాల ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువు తున్న విద్యార్థి మారపాక గిరీష్ వర్ధన్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ ఏ. రఘుపతి తెలిపారు. ఈ విద్యార్థి అక్టోబర్ 5 నుండి 8 తేదీ వరకు జమ్మూ కాశ్మీర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గుంటి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థినిని వైస్ ప్రిన్సిపల్స్ రవీందర్,జయేందర్ స్టాఫ్ యూనిట్ సభ్యులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# సర్పంచ్ లు లేక గ్రామాలన్నీ వల్లకాడు అయిపోయాయి



కమలాపూర్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని తన నివాసానికి విచ్చేసిన ఎంపీ ఈటల రాజేందర్ కు అనుచరులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు. చాలా రోజుల తరువాత స్వగ్రామానికి రావడంతో నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. వచ్చే ఎన్నికల పై కార్యకర్తలతో సమావేశం అయ్యారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికలు వచ్చాయని ఆశావాహులు ఎవరు పైసలు ఖర్చు పెట్టొద్దని అన్నారు. గ్రామాల్లో సర్పంచ్ ల పదవి కాలం ముగిసిన తరువాత ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తున్న సందర్భంలో అనేక సార్లు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశామని అయిన ప్రభుత్వం చెవిటోడి చెవు లో శంఖం ఊదినట్లుగా వ్యవహరించిందని మండిపడ్డారు. సర్పంచ్ లు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడి పోయిందన్నారు. 42 శాతం రిజర్వేషన్ ల పేరుతో అనేక జిల్లాల్లో బీసీలు లేని చోట బీసీ రిజర్వేషన్ ఇచ్చిందని, ఎస్సీ లు లేని చోట ఎస్సీ రిజర్వేషన్ లు ఇచ్చి గ్రామాల్లో గందరగోళ వాతావరణం సృష్టించారని అన్నారు. నల్లగొండ జిల్లా దామంచర్ల మండలంలో దాదాపు 7 గిరిజన గ్రామ పంచాయతీ లకు బీసీ రిజర్వేషన్ ఇచ్చారని అక్క ఒక్క బీసీ కుటుంబం లేదని ఇలా ఏ జిల్లా చూసుకున్న అదే పరిస్థితి ఉందని ఓ ప్రముఖ పత్రిక ప్రచురించిందని తెలిపారు. 2023 లో బీహార్ రాష్ట్రంలో 65 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచితే సుప్రీం కోర్టు దాన్ని కొట్టివేసిందని గుర్తు చేశారు. మన రాష్ట్రంలో కూడా స్థానిక ఎన్నికల విషయంలో అదే జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన పద్ధతిలో ఎన్నికలకు వెళ్తున్నాం అనుకుంటే బిసి రిజర్వేషన్లపై ఎవరిని హై కోర్టుకు వెళ్లొద్దు అని ఎందుకు చెప్తున్నారు అని ప్రశ్నించారు. కోర్టు కు వెళ్తే జరిగే నష్టం ఏంటో ప్రభుత్వం తెలుపాలన్నారు. కోర్టు ఎవరైనా వెళ్తే ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నిలువదు అనే విషయం వారికి తెలిసిన ఎందుకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని ఫైర్ అయ్యారు. రెండు రోజుల క్రితం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోర్టు తీర్పు తరువాతనే మేము ముందుకు వెళ్తాం అంటున్నారంటేనే వారు తప్పు చేస్తున్నారనే విషయం అర్థం అవుతుందన్నారు. కోర్టు ఎటు తేల్చక ముందే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులను ఆగం చేయాలనుకుంటున్నా రా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు ఒక లక్ష 12 వేల మంది వార్డు సభ్యులు, 12765 మంది సర్పంచ్ లు,5800 మంది ఎంపీటీసీలు,600 పై చిలుకు జడ్పీటీసీ లు దాదాపు ఒక 5 లక్షల మంది పోటీలో నిలిస్తే వారు పెట్టే ఖర్చు కోర్టు తీర్పుతో వృధా అయిపోదా వారికి తీరని నష్టం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఓటును నోటుతో కొనొద్దని చెప్పిన పోటీలో నిలిచే వారికి దావతులతో ఖర్చు అవుతుందని ఓటరు ఏం లేదా అని అడిగినప్పుడు ఇవ్వక తప్పదని అలా డబ్బులు అన్ని ఖర్చు చేశాక ఎన్నికలు నిర్వహించకపోతే దానికి బాధ్యులు ఎవరో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీహార్ మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్ల పట్ల ఏం జరిగిందో చూసిన తర్వాత కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం సరైంది కాదని తెలంగాణ ప్రజానీకాన్ని వంచించకండి అని కోరారు. ఇలా మాట్లాడితే ఈటల రాజేందర్ బీసీ వ్యతిరేకి అని ప్రచారం చేస్తారేమో గాని నిజాన్ని మాత్రం దాచిపెట్టలేరు అని అన్నారు. తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పడం కోసం మాత్రమే ప్రయత్నం చేస్తున్నానని ప్రజలు దీన్ని గ్రహించలాన్నారు.

# గంగను చేరిన గౌరమ్మ...ముగిసిన పూల సింగిడి

ములుగు టౌన్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ పూలపండుగ బతుకమ్మ సంబురాలు వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజులపాటు మహిళలు, యువతులు గౌరమ్మను వివిధ రూపాల్లో కొలుచుకొని బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. చివరి రోజు మంగళవారం సమీపంలోని చెరువులు, కుంటల వద్దకు చేరుకొని చిన్నా, పెద్ద తారతమ్మం లేకుండా మహిళలంతా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడారు. కోలాటం, డీజే నృత్యాలకు అనుగుణంగా డ్యాన్సులు చేశారు. తీరొక్క పూలు, తంగేడు, గునుగు, బంతి తదితర రంగు రంగుల పూలు పేర్చి నూతన వస్త్రాలు ధరించి వేడుకలు చేసుకున్నారు. ములుగులోని తోగుంట వద్ద మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేసిన కట్టపై భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చి బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సత్తు, నువ్వుల పిండి, వాయినాలు ఇచ్చిపుచ్చుకొని ఆత్మీయ ఆలింగనాలు చేసుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని తోగుంట వద్ద జరిగిన బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ.. బతుకమ్మా కోల్.. ఉయ్యాల పాటలు అడి సందడి చేశారు. వేడుకల అనంతరం తోగుంటలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ ఆధ్వర్యంలో సీఐ సురేష్, ఎస్సై వెంకటేశ్వర్ రావు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ సిబ్బందితో విద్యుత్ వెలుగు, తాగునీరు, స్వాగత తోరణాలు, బతుకమ్మ పాటలు తదితర భారీ ఏర్పాట్లు చేశారు. కాగా, బతుకమ్మ వేడుకల కోసం రాష్ట్ర మంత్రి సీతక్క తోగుంట వెళ్లే రోడ్డును ములుగు జిల్లా ఆస్పత్రి నుంచి రూ.4కోట్లతో 15రోజుల క్రితం ప్రారంభించగా అందుబాటులోకి తీసుకురావడం విశేషం.

**- ములుగు ఆడబిడ్డలతో బతుకమ్మ ఆడితేనే సంబురం**

**- వచ్చే పండుగ వరకు చెరువు రూపురేఖలు మార్చివేస్తానన్న మంత్రి**

రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా ములుగు ఆడబిడ్డలతో బతుకమ్మ ఆడకుంటే పండుగ జరుపుకున్నట్లుగా ఉండదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం ములుగులోని తోగుంట జరిగిన బతుకమ్మ వేడుకలకు హాజరైన మంత్రి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. అందరినీ పలకరిస్తూ ప్రతీ సమూహం వద్ద ఆగి వారితో బతుకమ్మ పాటలకు పాదం కలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే బతుకమ్మ పండుగ వరకు తోగుంట చెరువును సుందరంగా తీర్చిదిద్దుతామని, రూపురేఖలు మార్చి మరింత అద్భుతంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకుం దామన్నారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ములుగుకు చెందిన గంగిశెట్టి శ్రీనివాస్ తన తల్లి జ్ఞాపకార్థం తీరొక్క సహజసిద్ధమైన పూలతో పేర్చిన బతుకమ్మలకు మూడు బహుమతులు, మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మణ్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సంపత్, సీఐ సురేష్, ఎస్సై వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# యాస్పిరేషన్ పారామీటర్లు పకడ్బందీగా నమోదు చేయాలి





## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్: యాస్పిరేషన్ పారా మీటర్లు పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసి కార్యాలయంలో పలిమెల, మహాముత్తారం మండలాల యాస్పిరేషన్ పారా మీటర్లు నమోదుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాస్పిరేషన్ ఇండికేటర్స్ నమోదు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండాలని, ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్టమైన సమయానికి పూర్తిచేయాలని సూచించారు. విద్య, వైద్య ఆరోగ్యం, ఉద్యాన, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం వంటి విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి, గ్రామ స్థాయిలో డేటా నమోదు లో ఎలాంటి లోపాలు, వ్యత్యాసం రాకుండా ఖచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా, వసతులు, అభివృద్ధి సూచికలు, శిశు, మాతృ ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు, పంటల ఉత్పాదకత వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేసి, సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సీపీఓ బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమార స్వామి, మహిళా, శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరీ, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉద్యానవనశాఖ అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, యాస్పిరేషన్ ఫెలో పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అమల్లోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి



**నవంబర్ 11 వరకు అమలులో ఎన్నికల కోడ్**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ సోమవారం విడుదలైన నేపథ్యంలో జిల్లాలోనూ ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) అమల్లోకి వచ్చిందని, నవంబర్ 11వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ఇచ్చిందని, షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం నుండి నవంబర్ 11వరకూ ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు మొదటి దశలో ఆరు మండలాలు, 67 ఎంపీటీసీ స్థానాలకు, రెండో దశలో ఆరు మండలాలు, 62 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీలకు రాష్ట్రంలో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తుండగా హనుమకొండ జిల్లాలో రెండు, మూడో దశల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో 210 గ్రామపంచాయతీలు ఉండగా, వీటిలో 1986 వార్డు లు ఉన్నాయన్నారు. మొదటి దశలో 108 గ్రామపంచాయతీలకు, 1074 వార్డులకు, రెండో దశలో 102 గ్రామపంచాయతీలు, 912 వార్డులకు ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 3లక్షల 70 వేల 871 మంది ఓటర్లు ఉండగా స్థానిక సంస్థల్లో ఓటు వేయనున్నారు. మొత్తం ఓటర్లలో పురుషులు 1,80, 000 మంది ఓటర్లు, మహిళలు 1,90,000 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో 210 గ్రామ పంచాయతీలు ఉన్నాయన్నారు. ప్రతి 650 మంది ఓటర్ల గాను ఒక పోలింగ్ కేంద్రాన్ని కేటాయించినట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలో 1980 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన అంశాలను స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు నోడల్ అధికారి, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారామ్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి వివరించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, కొలను సంతోష్ రెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, కుసుమ శ్యాంసుందర్, ప్రవీణ్ కుమార్, నాగవెల్లి రజినీకాంత్, మంజుల మణి, ఎండి నేహాల్, కొట్టె ఏసోబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# నాగేంద్రునికి ప్రత్యేక పూజలు

**స్వామివారిని దర్శించుకున్న మామునూరు ఏసిపి వెంకటేష్**

గీసుగొండ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఊకల్ హవేలీలోని శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీవల్లి దేవసేన సమేత శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం నుండే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు వేద మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,పూజలు నిర్వహించి పలు రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా మామునూరు ఏసిపి వెంకటేష్,గీసుగొండ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వెళ్తున్న సీఐ మహేందర్ నాగేంద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి జిల్లా నల మూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప అర్చకులు శ్రీ హర్ష,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సిఐ మహేందర్ కు ఘన సన్మానం

**కన్నీటి పర్యంతమైన ఎస్ఐలు,సిబ్బంది**



గీసుగొండ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో విధులు నిర్వహించిన సీఐ ఏ.మహేందర్ ను మంగళవారం పోలీసులు ఘనంగా సన్మానించి సాగనంపారు.సోమవారం జరిగిన బదిలీలో పిసిఆర్ కు వెళ్లిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా గీసుకొండ పోలీస్ స్టేషన్ లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మామునూరు ఏసిపి వెంకటేష్,గీసుకొండ తహసిల్దార్ ఎం.డి రియాజుద్దీన్,ఎస్.ఐ లు కుమార్,రోహిత్,అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది కలిసి మహేందర్ ను పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడారు.అందరితో కలివిడిగా సిఐ పని చేశారని,సిబ్బందికి స్టేషన్ కు వచ్చేవారిపట్ల బాధ్యతతో పనిచేశారని కొనియాడారు.కాగా సన్మాన కార్యక్రమంలో ఎస్.ఐ లు,సిబ్బంది కన్నీటి పర్యంతమయ్యారు.

## దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**మామునూరు ఏసిపి - వెంకటేష్**



గీసుగొండ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): అక్టోబర్ 2న చేసుకునే దసరా పండుగను, త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మామునూరు ఏసిపి వెంకటేష్ సూచించారు. మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకులు,గ్రామ పంచాయతీ పెద్దలతో మంగళవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని,గుంపులు గుంపులుగా ఒకే చోట ఉండొద్దని,ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీ నాయకులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఐ లు కుమార్,రోహిత్,అనిల్ కుమార్, విజయరాజు,పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి




**అధికారుల పాత్ర కీలకం**

**పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 30 (మేజర్ న్యూస్): రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్ధవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని అన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పిచాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని, అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్లైన్, కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలి. శాంతియుత, స్వేచ్ఛాత్మక మరియు పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఓ దేవ్ రాజ్, సిపిఓ ప్రకాశ్, ఆర్టిఓ శ్రీనివాస్, ఎల్ డి ఎం జయ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---



## ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్: ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించరాదని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని స్పష్టం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే నేరుగా కానీ సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా 24 గంటలలో పిర్యాదు చేయవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుం దని తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి అనుమతి లేదని వివరించారు. రాజకీయ పార్టీలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో సమావేశాలు, ప్రచార కార్యక్రమాలునిర్వహించొద్దని సూచించారు. భూపాలపల్లి మున్సిపాల్టీలో ఎన్నికల కోడ్ వర్తించదని కానీ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఫ్లెక్సీలు, పోస్టర్లు, టీవీ యాడ్స్ చేయరాదని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీపీఓ శ్రీలత వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

**రాజకీయ పార్టీ నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించి, సహకరించాలని సహకరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) నీ పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ తెలిపారు, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సిపిఓ అశోక్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డిపిఓ హరిప్రసాద్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ ఆర్టీవో జైపాల్ రెడ్డి, ట్రైనింగ్ మేనేజ్మెంట్ డిఇఓ దక్షిణామూర్తి, మెటీరియల్ మేనేజ్మెంట్ అదనపు కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్, ఎక్స్పెండిచర్ వెంకటేశ్వర్లు, అబ్జర్వర్ మేనేజ్మెంట్ డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, బ్యాలెట్ పేపర్ డిఆర్డిఓ మధుసూదన రాజు, మీడియా కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, హెల్ప్లైన్ గ్రీవెన్స్ పుల్లారావు, నివేదికలు సమర్పణ జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎంసిఓసి, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, మానిటరింగ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హౌసింగ్ పీడీ హనుమ, నియమించడం జరిగింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున అధికారులు నియమించడం జరిగింది. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సురేష్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ మార్నేని వెంకన్న, బిజేపీ కె.శ్యామ్ సుందర్, మలోత్ బాబు, టిడిపి పి.బి.రామారావు, సిపిఐ టి.సందీప్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షలు రాఘవ రెడ్డి, మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



## ఎన్నికల ప్రవర్తన నియమావళి, షెడ్యూల్ పై అవగాహన కల్పించిన కలెక్టర్

వరంగల్, సెప్టెంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు( సర్పంచ్, వార్డు సభ్యులు)ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. అక్టోబర్ 23 న మొదటి విడతలో వరంగల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (5 మండలాలు) గీసుగొండ, సంగెం, రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 27 తేదీన రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని (6 మండలాలు) చెన్నారవుపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, నర్సంపేట, ఖనాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.సర్పంచ్ లు, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ,



జెడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్ఓ ను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా కేంద్రంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులోని గోడౌన్ నెంబర్ 17ఏ, 17బి, 17సి కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం, నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి వివరించారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, నోడల్ అధికారులు, బిజెపి ప్రతినిధులు బాకం హరిశంకర్, ధాన్య నాయక్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి టి.రవీందర్ రావు, బిఆర్ఎస్ ప్రతినిధి అశోక్ కుమార్, టిడిపి నుండి శ్యామ్, బీఎస్పీ నుండి నాగరాజు, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్, ధర్మ సమాజ్ పార్టీ నుండి మురళీకృష్ణ పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

వరంగల్ ,సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, డిసిపి షేక్ సలీమా, ఏసిపి శుభం లతో కలిసి వరంగల్ పట్టణంలోని ఉర్సు కరీమాబాద్ రంగలీల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలీల మైదానంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరుగుతున్న దృష్ట్యా అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధితో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో



సంబంధిత శాఖల జిల్లా అధికారులు, బల్దియా అధికారులు దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## దుర్గ గా దర్శనం ఇచ్చిన శ్రీ భద్రకాళి అమ్మ వారు



హనుమకొండ, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్, శ్రీ భద్రకాళి అమ్మ వారు దుర్గగా భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవ రాత్రులు మంగళవారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించి అర్చకులు అమ్మవారిని దుర్గగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్: చిన్న పొరపాటుకు తావులేకుండా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థలు ఎన్నికలు ప్రక్రియ పర్యవేక్షణ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో అధికారుల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. ఎన్నికల సంఘం నిబం ధనలకు అనుగుణంగా ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలు నిర్వహణలో నోడల్ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగివుండా లని సూచించారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు తవులేకుండా పకడ్బందీగా నిర్వహించుటకై అధికారులు కార్యోన్ముఖులు కావాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, బహుమతులు పంపిణీపై పటిష్టమైన నిఘా ఉండాలని తెలిపారు. చెక్ పోస్టులలో వాహనాలను నిశిత పరిశీలన చేయాలని ఆదేశించారు. నోడల్ అధికారులు వారికి కేటాయించిన అంశాలపై ప్రతి రోజు సమగ్ర నివేదికలు అందచేయాలని సూచించారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ స్వీకరణ నుంచి ఫలితాలు వెలువడే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణపై హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏదేని సమస్య వస్తే తక్షణమే తన దృష్టికి తీసుకొచ్చి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మాన్ పవర్, బ్యాలెట్ బాక్సులు, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్లైన్ అండ్ కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్కాస్టింగ్ తదితర విభాగాలపై నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, అన్ని విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు లేని.. క్రీడా ప్రాంగణాలు!

**పేరుకే బోర్డులు.. మారేనా స్థితిగతులు?**

**మైదానాల్లో పిచ్చిమొక్కలదే రాజ్యం**

**ఆటల వేదికలు.. పశువుల మేతలకు**

**లక్షల వ్యయం.. వినియోగం శూన్యం**

**సౌకర్యవంతంగా ఉంటే దసరా సెలవుల్లో యువతకు పనికొచ్చేవి**

**వినియోగంలోకి తీసుకురావాలని క్రీడాకారుల వేడుకోలు**

**పునరుద్ధరణ చర్యలు చేపడుతాం : ఎంపీఓ రాంప్రసాద్**




రేగొండ, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామీణ యువత ప్రతిభ వెలికితీయాలని, వారికి ఆటల వేదికలు కల్పించాలని గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నేడు క్రీడలే ఆడుకోలేని స్థితిలో దర్శనమిస్తున్నాయి. భవిష్యత్తు తరాలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో ఎదిగేందుకు తోడ్పడేలా ఒక్కో గ్రామానికి సుమారు రూ.1-2 లక్షల వ్యయంతో మండల వ్యాప్తంగా ప్రాంగణాలు నిర్మించారు. ఇందుకోసం ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పిట్ తో పాటు, వ్యాయామం కోసం సింగిల్, డబుల్ బార్లు ఏర్పాటు చేశారు. చాలా గ్రామాల్లో వైకుంఠధామాల ప్రక్కన, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాల్లో, ఊరికి దూరంగా ఏర్పాటు చేయగా, సరైన వసతులు లేక యువత, క్రీడాకారులు ఆటలు ఆడేందుకు ఆసక్తి చూపడం లేదు. అయితే ప్రస్తుతం ప్రాంగణాలన్నీ నిరుపయోగంగా మారి శిథిలావస్థలోకి జారిపోయాయి.

### పేరుకే బోర్డులు.. మారేనా స్థితిగతులు?

రూపిరెడ్డిపల్లి, కొడవటంచ, లింగాల, దమ్మన్నపేట, రేగొండ, భాగిర్తిపేట ఇలా.. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మైదానాలు ప్రస్తుతం పూర్తిగా పనికిరాకుండా పోయాయి. పేరుకే బోర్డులు మెరుస్తూ.. ఆటల జాడ లేకపోవడంతో బోర్డుల మీదే క్రీడలు ఆడుతున్నట్టుంది అంటూ ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.

### మైదానాల్లో పిచ్చిమొక్కలదే రాజ్యం



ప్రాంగణాలపై పర్యవేక్షణ కొరవడటంతో పనికిరాని స్థితిలోకి మారి, మైదానాల్లో పిచ్చిమొక్కలు, గడ్డి, ముళ్లదిబ్బలు బాగా పెరిగిపోయి వాటిదే రాజ్యం అన్న పరిస్థితి నెలకొంది.

### ఆటలకు కాదు.. పశువుల మేతలకు

ఆటలు ఆడుకునే వీలులేక, క్రీడాకారుల కోసం క్రీడా కిట్లు అందించక, అధికారుల పర్యవేక్షణలో లోపం వల్ల మైదానాలు పాడుబడ్డాయి. ఆటల వేదికలుగా ఉండాల్సిన ప్రాంగణాలు పశువుల మేత గడ్డలుగా



మారిపోయాయి.

### లక్షల వ్యయం.. వినియోగం శూన్యం

గత ప్రభుత్వం ఆర్భాటంగా నిర్మించినా, ప్రస్తుతం వాటిని కొనసాగించడంలో శ్రద్ధ చూపడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు నిర్లక్ష్యం వహించగా, ప్రజాప్రతినిధులు కూడా దీనిపై మౌనం వహిస్తున్నారు. లక్షల ఖర్చు చేసి ఏర్పరచిన ప్రయోజనం లేదని యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### సౌకర్యవంతంగా ఉంటే దసరా సెలవుల్లో యువతకు పనికొచ్చేవి

ప్రస్తుతం పాడై ఉన్న ప్రాంగణాలు వినియోగంలో ఉంటే, దసరా సెలవుల్లో ఆటల పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులకు, యువతకు ఎంతో ఉపయోగపడేవని గ్రామస్తులు చెబుతున్నారు. ఆటలలో ప్రతిభ చూపించాలనుకున్నా.. వేదిక లేక యువత నిరాశ చెందుతున్నారు.

### వినియోగంలోకి తీసుకురావాలని క్రీడాకారుల వేడుకోలు

ఇప్పటికైనా సంబంధిత అధికారులు మైదానాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక నిధులు కేటాయించి మైదానాలను మళ్లీ ఉపయోగంలోకి తేవాలని విద్యార్థులు, క్రీడాకారులు కోరుతున్నారు. లేదంటే మా కలలు కూడా ఈ మైదానాల్లా వృథా అవుతాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పునరుద్ధరణ చర్యలు చేపడతాం : ఎంపీఓ రాంప్రసాద్

క్రీడా ప్రాంగణాల పరిస్థితులపై మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ) రాంప్రసాద్ ని వివరణ కోరగా.. మైదానాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్త కుప్పలు తొలగించి వాటి పునరుద్ధరణకు చర్యలు చేపడతామని తెలిపారు.

---

# మద్యం మత్తులో భార్యను కడ తేర్చిన భర్త

## పండుగ వేళ విషాదం





చిట్యాల, సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్: మద్యం మత్తులో భార్యను రోకలి బండతో కొట్టి చంపిన ఘటన జయశంకర్ జిల్లా చిట్యాల మండలం తిరు మలపూర్ గ్రామంలో మం గళవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కనుకుంట్ల లింగయ్య తన భార్య ప్రమీల ను (50) గత కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో మద్యం మత్తులో ఉన్న భర్త లింగయ్య భార్య ప్రమీల తలపై రోకలి బండతో కొట్టి చంపాడు. భార్యను చంపి పరారై పోతున్న లింగయ్యను గ్రామస్తులు సమాచార అందించగా ఘటన స్థలానికి సీఐ దగ్గు మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ వెళ్లి నిందితుడుని అదుపులో తీసుకున్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు సురేష్, హరీష్ ఉన్నారు. పెద్ద కుమారుడు సురేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

---

# ఇనుగుర్తి మండలానికి తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక

**మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జీవో జారీ**

**రూ.45.15 కోట్లతో ఇనుగుర్తిలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు మరో జీవో జారీ**

**నెరవేరిన ఉద్యమకారుడి కల ఉద్యమానికి దక్కిన ఫలితం**

**పూర్తిస్థాయి కార్యాలయాలతో ఇనుగుర్తి మండలం**

**మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**

ఇనుగుర్తి, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలం ఏర్పాటు అయ్యి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తుండగా పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న మండల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం దసరా పండుగకు ముందుగానే తీపి కబురును అందించింది. ఎన్నో ఏళ్ల ఉద్యమ పోరాటానికి ఫలితంగా ఏర్పాటు అయిన ఇనుగుర్తి మండలానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని 13 గ్రామ పంచాయితీలతో కూడిన పోలీస్ స్టేషను ఏర్పాటు చేస్తూ జీవో నెంబర్ 116 ను జారీ చేసింది. అదేవిధంగా రూ.45.15 కోట్లతో కార్మిక ఉపాధి శిక్షణ కర్మగారాల శాఖను టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ సహకారంతో ఇనుగుర్తి మండల కేంద్రంలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు మరో జీవో నెంబర్ 20ను జారీ చేసింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణ సంచాలను పేల్చి




సంబరాలను జరుపుకున్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ ఇనుగుర్తి మండల సాధన కోసం 26 గంటలపాటు నిరంతరం ఎడతెరిపి లేని వర్షంలో టవర్ పై ఉండి నిరసన తెలియజేసి, గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులతో కలిసి దాదాపు 105 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేసి చివరకు ఆమరణ నిరాహార దీక్షకు కూడా పూనుకొని పెద్ద బస్టాండ్ సెంటర్లో దీక్షకు దిగగా జిల్లా స్థాయి పోలీసులు అందరు కూడా జోక్యం చేసుకొని రాత్రికి రాత్రే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని అన్నారు.ఉద్యమానికి సరైన ఫలితం దక్కినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఆ తర్వాత మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరెల్లి సతీష్ మాట్లాడుతూ ఇనుగుర్తి మండలంలో పూర్తిస్థాయి కార్యాలయాల ఏర్పాటు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి వల్లనే జరిగిందని అన్నారు.పోలీస్ స్టేషన్ మరియు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు కృషిచేసిన వేం నరేందర్ రెడ్డికి, ఎమ్మెల్యే మురళి నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ బైరు అశోక్, కొట్టం మహేందర్, రావుల మల్లేశం, తమ్మడపల్లి కుమార్, మామిడి జనార్ధన్, దేవులపల్లి వెంకన్న, కొయ్యడి యకాంతం,ఇస్లావత్ చందు, ఒర్రె కవిత, సలీం, మురళి, సతీష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారబోతున్న స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు

**ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు**

**దేవాదుల 3వ దశ 6వ ప్యాకేజీ పనులకు 1001 కోట్లుమంజూరు**

**స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి**

**బిసిల రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య): నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు.ఎన్నికల సమయంలో అవకాశం ఇస్తే ఘనపూర్ ను మున్సిపాలిటీ చేస్తా, నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం జనవరిలోనే మున్సిపాలిటీ చేశానని, మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో ఎక్కువ నిధులు మనకే వచ్చాయని తెలిపారు. మనపై ఉన్న ప్రేమతో ఎక్కువ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయ భవనం, టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సిసి రోడ్లు, డ్రైన్లు, రోడ్డు వెడల్పు వంటి పనులకు 50కోట్ల నిధులు మంజూరు అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పనులన్నింటిని ఏడాదిలో పూర్తి చేస్తానని వీటితో పాటు 100పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్, డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మారబితున్నాయని స్పష్టం చేశారు. దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 పనులను కాంట్రాక్టర్లు చేయలేమని వదిలేసారని దీంతో నాలుగు నియోజకవర్గాల పరిధిలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్న ఈ పనులను పూర్తి చేయాలనీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే సవరించిన అంచనాలతో 1001 కోట్ల మంజూరు చేశారని పేర్కొన్నారు. దీని ద్వారా జఫర్గడ్ మండలంలో ఉప్పుగల్ చెరువు, జఫర్గడ్ పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేసుకోబోతున్నామని, ఒక్క ఈ మండలంలోనే 10వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఏడాది కాలంలో దేవాదుల పెండింగ్ పనులు, గండి రామారం కుడి కాలువ, లిఫ్ట్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి ఎం కావాలి, ప్రజలకు ఎం చేయాలి అనే ఆలోచనతోనే పని చేస్తున్నాని అన్నారు. నియోజకవర్గ రైతులకు సాగు నీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని వెల్లడించారు. పనిలేని వారి మాటలు నేను పట్టించుకోనని, తన లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం మాత్రమేనన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని, అందురూ ఒకే పార్టీ వారు ఉంటే అభివృద్ధి సుగమం అవుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ పార్టీ, ఏ ప్రభుత్వం తీసుకొని సహసోపేత నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్ కు పంపించినట్లు తెలిపారు. బిసిలపై ప్రేమను నటించే పార్టీలు బిసి రిజర్వేషన్లకు మద్దత్తు తెలపాలని కోరారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాలని, ఎవరైనా కోర్టుకు వెళ్లినా కేసులు ఉపసంహారించుకోవాలని కోరారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు రావాలని, అనవసరపు మెలికలు పెట్టి బిసిల అవకాశలను దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ ఛైర్పెర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నూకల ఐలయ్య,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,నీల వెంకటేశ్వర్లు, మారపాక వసంత్, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,చిల్పూర్ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్ కుమార్, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి,మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవ రెడ్డి,నాయకులు నీల గట్టయ్య, బూర్ల శంకర్,సుధాకర్ బాబు,దుంపల పద్మారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సద్దుల బతుకమ్మ సంబరాలు





హనుమకొండ, సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ లోని ఉర్సు గుట్ట వద్ద రెండవ రోజు సద్దుల బతుకమ్మ సంబురాలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు.

## ఫైమా జాతీయ కో-చైర్మన్ గా డాక్టర్ శ్రీనాథ్



భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: జాతీయ ఫైమా కో-చైర్మన్ గా డాక్టర్ దుబ్యాల శ్రీనాథ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ తెలిపింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) జాతీయ ప్యానెల్లో తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు ఘనవిజయం సాధించారు.డాక్టర్ దుబ్యాల శ్రీనాథ్ ఫైమా జాతీయ కో-చైర్మన్ గా,డాక్టర్ ఇస్సాక్ న్యూటన్ జాతీయ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో టీ జూడా చైర్పర్సన్గా విశేష సేవలందించిన డాక్టర్ శ్రీనాథ్ ఈ సారి జాతీయ కో-చైర్మన్గా బాధ్యతలు స్వీకరించగా, ప్రస్తుత టీజూడా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఇస్సాక్ న్యూటన్ జాతీయ కార్యదర్శి పదవిని అలంకరించారు.ఈ సందర్భంగా తమపై నమ్మకం ఉంచి మద్దతు ఇచ్చిన సహచర వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం తరపున బలమైన ప్రాతినిధ్యం వహిస్తూ, వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జూడా నాయకులు, వైద్య సంఘాల ప్రతినిధులు , పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.



## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు

### కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 4.99 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర స్వామి కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శరన్నవరాత్రులు మన సాంప్రదాయ, సాంస్క ృతిక, ఆధ్యాత్మిక విశిష్టతలకు ప్రతీక అన్నారు. దుర్గామాత శక్తి రూపిణి, చెడుపై మంచి సాధించే శక్తిని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించే మహాశక్తి అని పేర్కొన్నారు..ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయి. ప్రజలందరూ ఆనందంగా, భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని అన్నారు. కాలనీవాసుల అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 4.99 లక్షల రూపాయలు మంజూరు చేయించి కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కేఆర్ కృష్ణమూర్తి, మర్రి ప్రభాకర్ మహిళ అధ్యక్షురాలు శనిగరపు అనిత, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన కలెక్టర్





ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 30 (మేజర్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో స్ట్రాంగ్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిగ్రీ కళాశాల భవనము క్షుణ్ణంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూము ఏర్పాటుకు కిటికీలు, వెంటిలేటర్లను పూర్తిగా మూసివేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూముకు రంగులు వేయించాలని, విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకొని సీసీ కెమెరాలు అమర్చాలని తెలిపారు. నిరంతరం పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవ్ రాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### నోడల్ అధికారులు ప్రతిరోజు రిపోర్టులు నిర్ణీత ఫార్మాట్ లో అందజేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా, నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణ పై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన లతో కలసి ఆర్డీఓ లు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని,



అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బందీగా జరిగేలా చూడాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలన్నారు. శాంతియుత, స్వేచ్ఛాత్మక మరియు పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవాలని పేర్కొన్నారు. సమావేశం లో ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఎన్నికల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎన్నికల విధులు

### సమన్వయము గా పని చేయాలి

### ఎన్నికల నియామవళి పైన పూర్తి అవగాహన ఉండాలి

### ప్రిపరేషన్, నిర్వహణ కు ప్రాధాన్యం

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్: ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయము గా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కు సంబందించి నోడల్ అధికారులకు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల కు ఎన్నికల విధులు, బాధ్యతలు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమం మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో నిర్వహించారు. సమావేశానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్బుక్కు క్షుణ్ణంగా చదివి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ల



స్వీకరణ నుండి ఫలితాల ప్రకటన వరకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చెక్ లిస్ట్ తయారు చేసుకోవాలన్నారు.మోడల్ కోడ్ ప్రతులు రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు అందించి వాటిని అమలు చేసేలా చూడడం, ఎన్నికల ఖర్చుకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించడం, మొదలగు అంశాల పైన ఎన్నికల నియమ నిబంధనలపైన పట్టు ఉండాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ మ్యాన్ పవర్, బ్యాలట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, మాడల్ కోడ్ అఫ్ కండక్ట్, బ్యాలట్ పేపర్ ముద్రణ తదితర ఎన్నికల నిర్వహణ బాధ్యత లను చేపట్టే నోడల్ అధికారులు తమ విధులను జాగ్రత్త గా నిర్వర్తించాలన్నారు సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా పరిషత్ అదనపు సీఈవో సరిత, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏ ఆర్వో లు, మాస్టర్ ట్రైనర్ లు రామరాజ్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దామెరకుంట లో ప్రారంభమైన క్రికెట్ క్రీడా పోటీలు



## క్రీడలతో స్నేహభావం

కాటారం, సెప్టెంబర్ 30, మేజర్ సూర్య న్యూస్:క్రీడ పోటీల్లో పాల్గొనడం వలన స్నేహభావం పెంపొందుతుందనీ దామెరకుంట సీనియర్ క్రీడాకారులు తోడే వీరన్న, ముద్దం కుమార్ యాదవ్, ముద్దం బాపు యాదవ్ అన్నారు. గ్రామంలోని క్రీడ మైదానంలో ఏర్పాటుచేసిన దామరకుంట క్రికెట్ లీగ్ 4 (డి సి ఎల్ 4) పోటీలను మంగళవారం కోడెల దామోదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలోని సీనియర్ జూనియర్ , క్రికెట్ క్రీడాకారులు కొన్ని జట్లుగా ఏర్పడి క్రికెట్ లీగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు దశాబ్దాల క్రితం అరకొరగా టీవీలు ఉండగా సెల్ ఫోన్లు అసలే లేవు, గ్రామాల్లో సాయంత్రం అయిందంటే చాలు, పాఠశాలల నుంచి తిరిగి వచ్చిన విద్యార్థులు, వ్యవసాయ పనులకు వెళ్లిన వచ్చిన వాళ్లు, పనులు ముగించుకొని గ్రామంలోని క్రీడ మైదానాల్లో క్రికెట్ , వివిధ ఆటలు ఆడడం జరిగేది, అలాంటి గ్రామీణ వాతావరణం నేడు పూర్తిగా మారిపోయింది, సెల్ ఫోన్లు, వాట్సాప్, ఇంస్టాగ్రా, ట్విట్టర్, ఫేస్బుక్ లాంటి వివిధ యాప్ లో లీనమై మానవ సంబంధాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రతి దసరా పండుగకు గ్రామంలోని యువత అందరూ ఒకచోట చేరుకొని క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల లో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### శ్రీ దుర్గమాత దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



మల్హర్, సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తాడిచర్ల గౌండ్లపల్లె లో మంగళవారం తొమ్మిదివ రోజున శ్రీ దుర్గమాత దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు సంతోష్ ఆధ్వర్యంలో హోమాలు, అర్చనలు. అభిషేకాలు చేసి అమ్మవారికి చక్కర పొంగలి తో నైవేద్యము సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు సంతోష్ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత ఎనిమిదేళ్ళుగా దుర్గామాతను ప్రతిష్టించి నిత్యాన్నదానం, హోమాలు, అర్చనలు, భజన కీర్తనలతో అభిషేకాలతో వైభవోపేతంగా పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దుర్గామాత నవరాత్రుల్లో 16 మంది దుర్గమాత మాలదారులు అమ్మవారి మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో నిత్య పూజలు చేస్తూ జై దుర్గామాత అనే నినాదాలతో ఆ ప్రాంగణం అంతా మార్మోగుతుంది. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల నుండి మహిళలు, దుర్గా మాత మాల దారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకాలు, అర్చనలు కుంకుమ పూజలతో వైభవంగా నిర్వహించారు.




## స్వామి వారికి ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) సెప్టెంబర్30,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించడం జరిగింది.దేవాలయ చైర్మన్ శ్రీ పొట్లపల్లి శ్రీధర్ రావు , కిరణ్మయి 516 రూపాయలు చెల్లించి పూజ జరిపించుకున్నారు. వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాద ములు స్వీకరించినారు.ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి. లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వెంకటయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు బి .రవీందర్ శర్మ , సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




# వైద్య ఖర్చుల నిమిత్తం చిన్నారికి ఆర్థిక సహాయం

### దాతల సహాయం మరువలేనిది సహాయనిధి అధ్యక్షులు అబ్బు సతీష్

కన్నాయిగూడెం, సెప్టెంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య ): ఆపద అంటే చాలు సహాయంలో ముందుండే ముప్పనపల్లి సహాయనిధి సభ్యులు మరోసారి వారి మానవత్వాన్ని చాటుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా వాజేడు మండలం పెద్ద గంగారం గ్రామానికి చెందిన మాజోజి నరేందర్ వాళ్ళ పాప(5సంవత్సరాలు)ఊపిరితిత్తుల సమస్య మరియు మెదడులో మచ్చలు రావడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ చేశారు. పాప పరిస్థితి సీరియస్ స్థితిలో కోమాలోకి వెళ్ళింది. వైద్య ఖర్చుల నిమిత్తం 5లక్షల వరకు అవుతాయి వైద్యులు తెలిపారు.కూలీ పనులు చేసుకుని బ్రతికే తమకు అంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని పరిస్థితి ఉండటంతో ఎవరైనా దాతలు స్పందించి సహాయం చేసి తమ చిన్నారి ప్రాణాలను కాపాడాలని వేడుకున్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చిన సమాచారాన్ని ముప్పనపల్లి సహాయనిధి అధ్యక్షులు అబ్బు సతీష్ స్పందించి పాప పరిస్థితిని సభ్యులకు వివరించి సహాయం కోరడం జరిగింది. పాప ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న సభ్యులు మంగళవారం రోజున 22వేల రూపాయలను పాప తండ్రి నరేందర్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయనిధి సభ్యులు లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



రాయపర్తి,సెప్టెంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి అంజయ్య కాలుకు గాయమై హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం అంజయ్య ను పరామర్శించారు. ఆయన అంజయ్యకు గాయం అయిన తీరును తెలుసుకుని చికిత్స గురించి ఆరా తీశారు మెరుగైన వైద్యం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,కోలనుపల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, మాజి సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మచ్చాపూర్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



గీసుగొండ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) మండలములో మచ్చాపూర్ గ్రామములో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల సంధర్భం గా పాత గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన దుర్గా దేవి కి భక్తులు,గ్రామస్థులు మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మొడెం వెంకట స్వామి అధ్వర్యంలో గణపతి యుత్ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో యూత్ సభ్యులు పెరుమాౌడ్ల ప్రవీణ్,వేల్పుల సురేష్ దూలం రాకేష్,అరుసం అనిల్, యుగెందర్,చందు ,రేవంత్,రాజు ,శ్రావణ్, రమేష్, విజయ్, సాయి,తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత పూజా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్: మండలం లోని చల్లగరిగ గ్రామంలో దుర్గా మాత పూజా వేడుకల్లో మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత కటాక్షం ప్రతి ఇంటిపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యం గా జీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ప్రజల అభ్యున్నతి, గ్రామాల అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూట్ల తిరుపతి, ఓరం సమ్మయ్య, కర్రే పులెందర్ రెడ్డి, బుజ్జన్న, మేరుగు సంపత్, జంపయ్య, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### మహా అన్నప్రసాద వితరణలో మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, సెప్టెంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): ప్రతి ఒక్కరూ దైవం పట్ల భక్తి భావాన్ని పెంపొందించుకొని సన్మార్గంలో నడవాలని బి ఆర్ ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మం గళవారం మండలంలోని కొండూరు గ్రామంలోని భక్తులు ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.అనంతరం మండలంలోని తిర్మలాయ పల్లి గ్రామంలోని దుర్గమాత నవరాత్రి ఉత్సవాలలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో ఆయన పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఆ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని దుర్గామాతను కోరుకున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,లెతాకుల రంగా రెడ్డి,బద్ధం వేణుగోపాల్ రెడ్డి,గజవెల్లి ప్రసాద్, ఎండి ఆశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు




## 9 వ రోజు ఘనంగా దుర్గా మాత కు పూజలు

### దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం

గణపురం రూరల్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిదవ రోజు మంగళవారం ఘనంగా జరిగాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యం





లో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రకాల ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు అనంతరం దుర్గామాత, దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.

# స్థానిక ఎన్నికల రిజర్వేషన్ పై అసత్య ప్రచారం తగదు



## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్

ములుగు టౌన్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ పై జిల్లాలో అసత్య ప్రచారాలు తగవని, జిల్లా యంత్రాం గం ఎన్నికల సంఘం నిబంధనలతో రిజర్వేషన్లు ఖరారు చేశారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. మంగళవారం ములుగులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా అధ్యక్షతన జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో రవిచందర్ మాట్లాడారు. రాష్ట్ర మంత్రి సీతక్క కావాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు మార్చుకు న్నారని అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల కమిషన్ జిల్లాల వారీగా సర్వే చేయించి పూర్తిస్థాయి విచారణ చేసిన తరువాత రిజర్వే షన్లను నిబంధనల మేరకు ఖరారు చేశారన్నారు. కొందరు కావాలని రిజ ర్వేషన్ రాలేదని అసహనంతో తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తూ నిత్యం అందుబాటులో ఉంటున్న మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడువంగ రవి యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, నాయకులు పొడాల ఓంప్రకాష్, ఆలోత్ దేవ్ సింగ్, బండి శ్రీను, రియాజ్ మిర్జా, నూనేటి శ్యాం, షకీల్, కుతుబ్బుద్దీన్, ఒజ్జల కుమార్, రాకేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పనపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో

# మెగా వాలీబాల్ టోర్నమెంట్



### ప్రారంభించిన కన్నాయిగూడెం మండలం కాంగ్రెస్ నాయకులు

కన్నాయిగూడెం, సెప్టెంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మరియు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు యువనేత కుంజం సూర్య సూర్య సహకారంతో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను మంగళవారం రోజున కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ టోర్నమెంట్ కార్యక్రమంకు క్రీడాకారులకి డ్రెస్ కోడ్ తో కూడిన టీ షరట్స్ ను కాంగ్రెస్ పార్టీ మండలం ఇంచార్జి జాడి రాంబాబు మరియు ముప్పనపల్లి మాజీ సర్పంచ్ చీదరి మౌనిక –సుమన్ బహుమతిగా అందించారు.ముప్పనపల్లి సహాయనిధి వ్యవస్థాపక అధ్యక్షులు అబ్బు సతీష్ వాలీబాల్ మరియు నెట్స్ క్రీడాకారులకి పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దసరా సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ని అందరూ సరదాగా ఆడుతూపాడుతూ ఎవరూ కూడా ఎటువంటి గొడవలు లేకుండా గెలుపు



ఓటములు సహజం పూర్తిగా కమిటీ మరియు రిఫరీల మాట ఫైనల్ చేసుకుని అందరూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుతూ ఈ యొక్క టోర్నమెంట్ ని సంతోషంగా విజయవంతం చేసుకోగలరని అన్నారు.ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి మంత్రి సీతక్క మరియు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు యువనేత సూర్య, మండల అధ్యక్షులు ఎం. డీ అప్సర్ పాషా ముఖ్య అతిధులుగా వస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుట్ల వెంకటయ్య, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు కటకం మల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోట నాగేష్, బీసీ జేఏసీ అధ్యక్షులు ముదురుకోళ్ల బిక్షపతి, చింతకుట్ల సుమన్, దాసరి లక్ష్మి నారాయణ, రఘుపతి తదితరులు పాల్గొన్నారు





# పదవి విరమణ అనంతరంవ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

### కుటుంబానికి సమయాన్ని కేటాయించండి

### అడిషనల్ ఎస్పి, నరేష్ కుమార్



భూపాలపల్లి,సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్:పదవి విరమణ అనంతరంవ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కుటుంబానికి సమయాన్ని కేటాయించాలని అడిషనల్ ఎస్పి, నరేష్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్య నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీస్ అధికారులను, పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ , పాల్గొని రిటైర్డ్ అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని. కుటుంబ సౌకర్యాల కంటే సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం మీ ప్రత్యేకత అన్నారు. ఎన్నో ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను విజయవంతంగా నిర్వర్తించారని పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని. ఇకపై కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం సమయాన్ని కేటాయించడం ద్వారా మరింత సంతృప్తి పొందవచ్చని సూచించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి ఏఎస్ఐ రేగొండ పోలీసు స్టేషన్. రాజేశం ఏఎస్ఐ గోరి కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లకు చెందిన వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు.ఈకార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ రత్నం, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాలయాది రెడ్డి, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.







## శ్వేత లక్ష్మీ వారాహి ఆలయంలో

# సామూహిక కుంకుమార్చన

రేగొండ, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్వేత లక్ష్మీ వారాహి ఆలయంలో మంగళవారం ఉపాసకులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో ఎనిమిదవ రోజు అమ్మవారు మహాగౌరీ స్వరూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన, పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారి తీర్థ ప్రసాదం స్వీకరించడంతో పాటు ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని సేవించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, మాజీ ఎంపీటీసీ మైస సుమలత తదితర భవాని మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## పదవి విరమణ అనంతరం

# ప్రశాంత జీవితం గడపాలి

### తిరుపతి గౌడ్ సేవలు మరువలేనివి

### డైరెక్టర్ సివిల్ అజయ్ కేటిపిపి సీఈ శ్రీ ప్రకాష్

### ఘనంగా పదవి విరమణ కార్యక్రమం



గణపురం, రూరల్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ఉద్యోగ ప్రస్థానంలో పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని జెన్ కో డైరెక్టర్ సివిల్ అజయ్ కేటిపిపి సీఈ శ్రీ ప్రకాష్ లు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ కాకతీయ



థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన బొమ్మ తిరుపతి గౌడ్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ అజయ్ సిఈ శ్రీ ప్రకాష్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగ ప్రస్థానంలో పదవి విరమణ సహజమని కేటీపిపిలో 2007 నుండి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరర్ గా 18 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం సేవలు అందించిన తిరుపతి గౌడ్ సేవలు మరువలేనివని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం కెటిపిపి ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన బొమ్మ తిరుపతి గౌడ్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కేటి పిపి ఇంజనీర్లు, అధికారులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు



జెడి మల్లంపల్లి సెప్టెంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య) : జెడి మల్లంపల్లి మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ సంబరాలకు ఆడపడుచులందరూ ప్రకృతిని ఆరాధించి దైవసేవమేతంగా భావించే రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం ఈ నేల మీద మొలిచే ప్రతి పువ్వుని తీర్చిదిద్ది గౌరమ్మకు రూపం దిద్ది జరుపుకునే పండుగ సద్దుల బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ నూతన మండలం జేడీ మల్లంపల్లి 28 నవంబర్ 2024 రోజున మండలం ఏర్పడిన మొదటి సద్దుల బతుకమ్మ తొమ్మిది రోజుల పాటు సాగే బతుకమ్మ పండుగకు ఆఖరి రోజు సద్దుల బతుకమ్మ నాడు సద్దుల బతుకమ్మ లేదా పెద్ద బతుకమ్మ గౌరమ్మను ఆరాధించడం తరాలనాటి నుండి వస్తున్న మన తెలంగాణ సాంప్రదాయం బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని బతుకును మన పాట రూపంలో మహిళలు తమ కష్టసుఖాలను ప్రేమ స్నేహం బంధుత్వం ఆప్యాయతలు భక్తి భయం చెప్పుకుంటూ ఆడుతూ పాడుతూ బతుకమ్మ చుట్టూ తిరుగుతారు ఈ పండుగ ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందాన్ని విరజిల్లాలని అందరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని గౌరమ్మ



తల్లి గంగమ్మ ఒడిలో చేర్చి సద్దుల బతుకమ్మ సంబరాలను మల్లంపల్లి ఆడపడుచులందరూ ఘనంగా జరుపుకున్నారు.


# త్రిశక్తి పీఠం ఆశీస్సులు అందరిపై ఉండాలి

### గౌరీదేవి అంటేనే అనేక రూపాలకు నిర్ణయకర్త

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

మల్హర్, సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : త్రిశక్తి పీఠం అమ్మవార్ల ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరుకున్నారు. మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామంలో కొలువైన జంబూద్వీప శక్తి పీఠపాలిత త్రిశక్తి పీఠ దేవస్థానంను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్తో కలిసి ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన వల్లెంకుంటలో అనేక ఏండ్లుగా త్రిశక్తి పీఠాన్ని ఏర్పాటు చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. నవరాత్రోత్సవ సందర్భంగా భవానీ దీక్షలు చేపట్టడం అనవాయితీగా వస్తోందని, అయితే గౌరీమాతను పూజించడం మన తెలంగాణ ప్రాంతంలో గొప్ప సంప్రదాయమన్నారు. గౌరీ మాత అంటేనే అనేక రూపాలకు నిర్ణయకర్త అని, అలాంటీ దేవతల శక్తి పీఠం గొప్పగా నిర్వహిస్తున్నారని తెలిసి తాము వచ్చి దర్శించుకున్నామని, దర్శనం తర్వాత గొప్ప అనుభూతి కలిగిందని ఆయన తెలిపారు. అనంతరం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ





జంబూద్వీప శక్తి పీఠం ద్వారా అర్చకులు సతీష్ గొప్పగా కార్యక్రమాలను నిర్వహిస్తూ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునే అవకాశం కల్పించారని అన్నారు. ప్రజలకు దేవుడికి అనుసంధాన కర్తగా ఉంటూ గొప్ప ఫలితాలు వచ్చేలా పూజలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. దుర్గామాత తొమ్మిది రోజుల ఉపవాస దీక్షను చేపట్టిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శక్తిపీఠం గురించి తెలుసుకుని అమ్మవార్లను దర్శించుకునేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. శక్తి పీఠం కృపాకటాక్షాలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆయన ఈ సందర్భంగా వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ మండల అధ్యక్షులు ఎండి తాజోద్దీన్, మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ,నాయకులు కోట రవి గౌడ్, మాజీ సర్పంచ్ లు రమేష్, కుమార స్వామి, మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్, నాయకులు భద్రపు సమ్మయ్య, అయూబొద్దిన్, వేల్పుల లక్ష్మణ్, అన్నమనేనీ మధుసూదనరావు, పులి రామన్న , వేల్పుల శేఖర్, యాదండ్ల గట్టయ్య, వేముల శ్రీశైలం, అక్కినవేని సమ్మయ్య, ఎడ్ల అరుణ్, బండ రాజు,శ్రీకాంత్, సాగర్, మధు, ఎడ్ల సమ్మయ్య,పంతకాని సురేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నోట్లు పంచే వారిని తిరస్కరించండి

## - చేయూత పురుషుల మహిళల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్



ఆత్మకూరు సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య):రాజకీయ నాయకుల మాటలు నమ్మి డబ్బు, మద్యం, రాజకీయాలకు బలి కాకండి అని సూచించారు . మంగళవారం ఆత్మకూరు మండలంలోని హౌజు బుజుర్గు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా సమావేశంలో చేయూత పురుషుల-మహిళల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్ ప్రజలకు సందేశం ఇచ్చారు. ఎన్నికల్లో ఓటర్లను నోట్లు, మద్యం పంచి మభ్యపెట్టే రాజకీయ నాయకులను ఇకమీదట సహించవద్దని, నిజాయితీ పరులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆశతో వచ్చే వారికా? ఆశయంతో వచ్చే వారికా? "గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలను తీర్చే సంకల్పంతో వచ్చే వారినే గెలిపించండి. ఆశతో వస్తే కూలిపోతారు, ఆశయంతో వస్తే నిలబడతారు" అని నీల రవీందర్ స్పష్టం చేశారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వారధిగా నిలవాలని, ప్రజల తరఫున ప్రభుత్వానికి సమస్యలు వినిపించాలన్నారు.ఎన్నికలు ఖర్చుల బోనం కాకూడదు స్థానిక సంస్థల పదవుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీతో పాటు ఓసీలు కూడా లక్షల రూపాయలు వెచ్చిస్తున్న పరిస్థితిని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఆస్తులు అమ్మి పోటీ చేసే పరిస్థితి గ్రామాల్లో చోటు చేసుకోవడం బాధాకరం. ప్రజలు ఈ హేయమైన ఖర్చు రాజకీయాన్ని నిరసించాలి" అని ఆయన అన్నారు.సేవాభావమే ప్రమాణంగా చేసుకోండిఓటర్లను మభ్యపెట్టే అభ్యర్థుల బదులు గ్రామానికి సేవచేయాలనే తపనతో ముందు కొచ్చిన వారినే ఎన్నుకోవాలని రవీందర్ కోరారు. "నిజాయితీతో, పట్టుదలతో ఉన్నవారికే అవకాశమివ్వండి. గ్రామ సమస్యలు పరిష్కరించే వారే మీ ఓటుకు అర్హులు" అని ఆయన అభ్యర్థించారు. ప్రజల సమక్షంలో బహిరంగ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సయ్యద్ మౌల, సయ్యద్ వలి, పాలకవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, షేక్ సలీం పాషా, మార్క రజనీకర్, షేక్ నవీర్, ఎండి హుస్సేన్, మండల కూమార్ స్వామి,షేక్ హజరత్, రాజు, రమేష్,సయ్యద్ బషీర్, సయ్యద్ హుస్సేన్, షేక్ బషీర్, సయ్యద్ అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# కవి కొంపెల్లి రామయ్యకు "సాహితీ కిరీటీ పురస్కారం"

## - సాహిత్యం బతకాలంటే ఊరూరా గ్రంధాలయాలు ఏర్పాటు చేయాలి కవి : కొంపెల్లి రామయ్య



దంతాలపల్లి,సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం దాట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కవి,రచయిత కొంపల్లి రామయ్యకు మంగళవారం హైదరాబాద్ కేంద్రంలోని బిర్లా ఆడిటోరియం నందు అంగరంగ వైభోగంగా సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో భాగంగా తెలుగు భాష, తెలుగు సంస్కృతి,తెలుగు వైభవం,తెలుగు సాహిత్యం, తెలుగు కళలే ప్రధాన అంశాలుగా నిరంతర కార్యక్రమాలతో సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐఎస్ఓ గుర్తింపు పొందిన మొట్ట మొదటి సంస్థ శ్రీ శ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ అఫ్ నేషనల్ అకాడమీ బుక్ అఫ్ రికార్డ్స్,ప్రపంచ తెలుగు, సంస్కృతి కళా వేదిక, తెలుగు రైటర్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో "సాహితీ కిరీటీ పురస్కారం" అందించారు. శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం,సంస్థ నిర్వాహకుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కవి రామయ్య మాట్లాడుతూ మా కుటుంబంలో మొదటి తరం విద్యావంతుణ్ణి అయిన నేను ఈ అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని, నన్ను చదివించిన నా తల్లి దండ్రులకు, నాకు సాహిత్యంలో అభిరుచి కలిగించిన సిద్దోజు రామబ్రహ్మం కి నా అవార్డు అంకితం అని,ప్రస్తుతం చరవాణి చెరసాలలో మగ్గుతున్న సాహిత్యం భౌతికంగా కనుమరుగు అవుతుందని,ప్రభుత్వం ప్రతి గ్రామంలో గ్రంధాలయాలు ఏర్పాటు చేస్తే కవులు రచయితలు రాసిన పుస్తకాలు బ్రతుకుతాయాని, సమాజహితం,చైతన్యం ఊరురా తీసుకొని వెళ్లొచ్చని వివరించారు. ఈ సందర్భంగా తోటి కవులు, రచయితలు, దాట్ల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య, సోదరీ సోదర ఉపాధ్యాయిని, పాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి, రిషిత, బంధుమిత్రులు తదితరులు అభినందిచారు.



# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



దంతాలపల్లి,సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బొడ్లాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు,రిటైర్డ్ టీచర్ వ్యాయామ ఉపాధ్యాయుడు నందారపు రాంచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని మంగళవారం.తొర్రుర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ భట్టు నాయక్ పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి, మండల నాయకులు పొన్నోటి బాలాజీ, మాజీ ఎంపిటిసి యాకన్న తదితరులు ఉన్నారు.

# అన్న ప్రసాద వితరణ





దేవరుప్పుల సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా మాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామంలో మంగళవారం కుంకుమార్చన, మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దుబ్బ లక్ష్మి ప్రసన్న రాజశేఖర్ గౌడ్, పెద్దగొని రాజు, కారుపోతుల సందీప్, గంగపురం రమేష్,బుక్క రమేష్ , మాన్యపు బిక్షపతి, చందగిరి సంపత్, శీలం మహేందర్, కొంతం శ్రీనివాస్, సుంకరనేని కోటేశ్వరరావు, మోడపెల్లి సోమన్న, కాసాని సత్యనారాయణ, అన్వేష్ గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా రెడ్డిరాజుల అబ్బసాయిలు ఏకగ్రీవం



దేవరుప్పుల సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని రజక వృత్తిదారుల సంఘం నాయకులు మంగళవారం రజక సంఘం భవనంలో సమావేశం ఏర్పాటు చేసుకొని జిల్లా రజక వృత్తి దారుల సంఘం కార్యవర్గ సభ్యులు నారాయణ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా రెడ్డిరాజుల అబ్బసాయిలు ఉపాధ్యక్షుడిగా బోనగిరి యాదగిరి, కార్యదర్శిగా రెడ్డిరాజుల శ్రీకాంత్, సహయక కార్యదర్శిగా రెడ్డి రాజుల అశోక్, కోశాధికారిగా రెడ్డిరాజుల నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రజక వృత్తిదారుల సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏకగ్రీవ నిర్ణయాలతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రెడ్డిరాజుల యాదగిరి, రెడ్డిరాజుల రమేష్, రెడ్డిరాజుల బిక్షపతి, రెడ్డిరాజుల సోమయ్య, రెడ్డిరాజుల సత్తయ్య, రెడ్డిరాజుల మల్లయ్య, బోనగిరి వెంకన్న, రెడ్డిరాజుల యాదయ్య, రెడ్డిరాజుల కిష్టయ్య, బోనగిరి శీను, రెడ్డిరాజుల కిరణ్, బోనగిరి యాకస్వామి రజక వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**- లింగాలఘనపూర్ మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి**

**- నాకు అవకాశం రాకున్నా నన్ను నమ్ముకున్న పార్టీ నాయకులను గెలిపించుకునే భాధ్యత నాపై ఉంది**

**- గ్రూప్ రాజకీయాలకు తావులేకుండా ఏకాభిప్రాయం నిర్ణయంతో అభ్యర్థులను ఎన్నుకోవాలి**







లింగాలఘనపూర్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : లింగాల ఘణపురం మండలం కేంద్రంలో నెల్లుట్ల గ్రామంలో తన వ్యక్తిగత కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీ గుడి వంశీధర్ రెడ్డి నేడు వివిధ గ్రామాల నుండి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌరవ శాసన సభ్యులు శ్రీ కడియం శ్రీహరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపు కొరకై కృషి చేయాలి. నాకు అవకాశం రాకున్నా నాతో పాటుగా కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న ప్రతి నాయకునికి సముచిత గౌరవం దక్కే విధంగా నా పూర్తి సహకారం ఉంటది నియోజవర్గంలో అభివృద్ధి ఎజెండాగా గౌరవ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజవర్గంలో ఆదర్శవంతమైన పాలన అందిస్తూ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే రేపటి రానున్న ఎన్నికల ఫలితాలు రెఫరెండంగా నిలవాలి.మండలంలో మొట్ట మొదటిసారి గోదావరి జలాలతో అన్ని చెరువులు నింపడం జరిగింది.రెండో పంటకు కూడా జలాశాయాలు సిద్ధంగా ఉన్నాయి.మండలంలో వివిధ గ్రామాల ఎస్సి కాలనీల నందు 2.75 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది.. జీడికల్ నుండి జనగామకు డబల్ బిటి రోడ్డు మంజూరు చేయడం జరిగింది.రెండు సంవత్సరాల కాలంలోనే మెజార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోగలిగాం.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం మెండుగా ఉంటుంది అని అన్నారు.వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కొల్లూరు శివకుమార్, మరియు పార్టీ శ్రేణులు పాల్గోన్నారు.

## తెలంగాణ కార్మిక సమాఖ్య (టికెఎస్) రాష్ట్ర కార్యదర్శిగా పడమటింటి యేసుపాదం



దేవరుప్పుల సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన పడమటింటి యేసుపాదం తెలంగాణ కార్మిక సమాఖ్య (టి.కె.ఎస్) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనట్లు తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి రామన్న, రాష్ట్ర అధ్యక్షులు చిలుముల్ల సుజాత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా పడమటింటి యేసుపాదంకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం జనగామా జిల్లా ఇన్చార్జి బాధ్యతలు కూడా అప్పగించారు. రాష్ట్రంలో ఉన్న పోడు భూములకు పంచరాయి భూములకు అసైన్మెంట్ భూములకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని వారు అన్నారు. తెలంగాణ కార్మిక సమాఖ్య బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతిస్తుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును సద్వినియోగపరుచుకొని రాజ్యాధికారం వైపు పయనిద్దాం రండి అని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పడమటింటి యేసుపాదం మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సంఘటిత, అసంఘటిత అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పోరాడుతానని అన్నారు. అక్టోబర్ 7వ తేదీన కార్మికుల హక్కుల సాధనకై నిర్వహించే మహా గర్జన చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి మండల సమన్వయ కమిటీ నియామకం




కమలాపూర్ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక ఎన్నికలలో భాగంగా భారత రాష్ట్ర సమితి కమలాపూర్ మండలానికి అధ్యక్షులు లేకపోవడంతో కార్యకర్తలను సమన్వయం చేయడం కోసం మండల సమన్వయ కమిటీ ని నియమించినట్లు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండేలా ఈ కమిటీ పనిచేస్తుందని అన్నారు. రైతులకు యూరియా బస్తాలు అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆర్ గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులు కేసీఆర్ హయాంలోనే సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ వచ్చాక రైతులను నడిరోడ్డుపై నిలబెట్టారని విమర్శించారు. కమలాపూర్ మండలంలో ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలతో పాటు అత్యధిక స్థానాల్లో సర్పంచులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమన్వయ కమిటీ లో సభ్యులుగా నాయినేని తిరుపతిరావు, పెరాల సంపత్ రావు, ఎర్రం ఇంద్రసేనారెడ్డి, మారపెల్లి నవీన్ కుమార్, లాండిగే లక్ష్మణరావు, తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, పింగిలి ప్రదీప్ రెడ్డి, ఇమ్మడిశెట్టి శ్రీనివాస్, పోరండ్ల కృష్ణ ప్రసాద్, ఎర్రబెల్లి సంపత్ రావు, కట్కూరి తిరుపతి రెడ్డి, మౌటం అశోక్, బాలసాని కుమారస్వామి, పోరండ్ల రమేష్, పుల్ల శ్రీనివాస్ లకు అవకాశం కల్పించారు.

## ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్‌కి సహాయం చేసిన వ్యక్తికి సన్మానం



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 30. మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ కి ఎన్నోసార్లు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న బయ్యారం మండల కేంద్రానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ బెంగుళూరులో కెమిస్ట్రీ లెక్చరర్ గా పని చేస్తు పలు స్వచ్చంద సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తుంటారు.ఈ సందర్భంగా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కి వారికీ చేసిన సహాయం గుర్తుగా సెప్టెంబర్ 5న జరిగిన గురు పూజోత్సవం కార్యక్రమానికి రాకపోవటంతో మంగళవారం శ్రీనివాస్ కు సన్మానం చేసి శాలువా కప్పి, జ్ఞాపికను ఇస్తూ సత్కరించారు.ప్రైవేట్ టీచర్స్ యూనియన్ కి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

## బిజెపి పాలకుర్తి మండల కమిటీ ఎన్నిక



పాలకుర్తి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల కమిటీ ప్రకటించారు. మండల పార్టీ అధ్యక్షుడుగా మారం రవి కుమార్‌ను ప్రకటించారు. అదే విదంగా మండల ఉపాధ్యక్షులుగా కరకామోజు రాణా ప్రతాప్‌చారి, మామిండ్ల వెంకన్న, కొడిశాల యాదగిరి, పబ్బా సంతోష్, ప్రధాన కార్యదర్శు లుగా వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, పూజారి మహేష్, కార్యదర్శులుగా బోనగిరి శ్రీనివాస్, గనగాని రాజు, గాదరి కాంతమ్మ, ఈర్లరాజు, కోశాధికారిగా బాలగాని మహేష్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవి కుమార్ మరియు కమిటీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకునేందుకు శాయాశక్తుల చేస్తామని వారు తెలిపారు.

# స్వదేశీ స్వాభిమానాన్ని చాటండి



## - ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రముఖ్ శ్రీ రాంప్రసాద్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 30. కులం ,మతం, పార్టీలు వేరైనా మనమంతా భారతీయులం, మన దేశంలో మన స్వదేశి స్వాభిమానాన్ని చాటాలని ఆర్ ఎస్ ఎస్ తెలంగాణ ప్రాంత సీనియర్ సంచాలకులు శ్రీ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం ఆర్ఎస్ఎస్ శత దినోత్సవంను పురస్కరించుకొని, మండల కేంద్రంలోని రామాలయం నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా, గాంధీ సెంటర్ నుండి రామాలయం వీధి వరకు బయ్యారం ఆర్ఎస్ఎస్ సీనియర్ సంచాలకులు నాయిని ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రాంప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎన్నో విచ్ఛిన్నకరశక్తులు ఉన్న హిందూ బంధువులు సంఘటితమై స్వదేశ అభిమానాన్ని చాటారని అన్నారు 1925లో హెగ్డే ఆర్ఎస్ఎస్ సంఘాన్ని స్థాపించి దేశం నలుమూలల విస్తరింప చేశారని , దేశంలో మత ,కుల ప్రాంతీయ పార్టీలు విద్వేషాలు రెచ్చగొట్టినా చెక్కు చెదరలేదని, మనమంతా భారతీయులమనే సంఘటితంగా పోరాట చేయడం వలన, మన భారతదేశం ఐక్యంగా ఉందని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా,భారత మాత, ఆర్ ఎస్ ఎస్ కర్త హెగ్డే చిత్రం పాఠం వద్ద ఆయుధ పూజ ,జమ్మి పూజలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ జెండా ఎగురవేశారు. ధ్వజారోహణం చేసి నమస్తే సదా వత్సలే...గీతాన్ని ఆలపించారు. వన్నం రామారావు భారత జాతీయ సమైక్యతకు, హిందూ సంఘటితం , సాంస్కృతి సంబంధించిన గీతాన్ని ఆలపించి ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో బయ్యారం గార్ల ఇల్లెందు ఆర్ఎస్ఎస్ ఇన్చార్జి భూక్యా రాంబాబు, గ్రామ ఆర్ ఎస్ ఎస్ సంచాలకులు బిజ్జ కనకయ్య ,గోపాల్ ,పృధ్వి ఇస్కాన్ ,భూక్యా రాజు, వెంకన్న మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చండీ హెూమం

## - మహా అన్నదాన కార్యక్రమం





ఏటూర్ నాగారం సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చండీ హెూమం, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ ఎస్ఐ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపం వద్ద కలశపూజ గణపతి పూజ అనంతరం చండీ హెూమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఐ ఎస్ఐలు పూర్ణాహు తీ చేశారు. సుమారు 1000 మందికి అన్నప్రసాదం ఈ సందర్భంగా అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు రాధాకృష్ణ శర్మ,తెలంగాణ టీఎన్జీవో సంఘం రాష్ట్ర నాయకులు మడూగురి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిటమట రఘు ,వీసం నరసయ్య వావిలాల ఎల్లయ్య ఉత్సవ కమిటీ సభ్యులు చెలుపూరి రామనాథం , లక్ష్మణ చారి,బిక్షపతి, మడిగెల నరేష్, ప్రశాంత్, మనీ, మహంత్ బండ రమేష్, ముక్కెర సందీప్, వేణు, నాని, సిద్దు, మని,తేజ,విక్రమ్, మురళి. మహిళలు శిరీష,ప్రసన్న,పాల్గొన్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్బంగా కోదండరామ దేవాలయంలో అన్నదానం



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 30.మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు మంగళవారం అమ్మవారు దుర్గదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు మాట్లాడుతూ దుర్గదేవి అమ్మవారిని పూజించడంతో సకల సుఖాలు సంక్రమిస్తాయని, అమ్మవారి కృపతో అష్టఐశ్వర్యాలు సంక్రమిస్తాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం శ్రీ కోదండరామ దేవాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం,ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని గార్ల బయ్యారం సీఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి,ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి,సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరావు,ఉత్సవ కమిటీ సభ్యులు,అన్నదాన వితరణ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ కళ్యాణమే లక్ష్యంగా ఆర్.ఎస్.ఎస్

- పంచ పరివర్తన ద్వారానే సమాజ పరివర్తన సాధ్యం
- హిందూ వాది ముచ్చింతల. ప్రసాద్ రావు
- ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్
- పంచ పరివర్తన ద్వారానే సమాజ పరివర్తన సాధ్యం
- ఆర్ యస్ యస్ ప్రచారక్ భూరుగుల రామాచారి

పాలకుర్తి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి ఖండ కేంద్రం లో విశేషంగా విజయదశమి ఉత్సవాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం జెన్ కో శాఖ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వక్తగా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ భూరుగుల రామాచారి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్.ఎస్.ఎస్ దేశంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తోందని, ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సంస్థ సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని, ఇటువంటి సేవా భావం అందరికీ ఆదర్శమని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు 'పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయంసేవకులు సమాజాన్ని సంఘటితం చేసి వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒర్రె కుమార్ స్వామి,సంపర్క ప్రముఖ్,చిలుకమారి సోమేశ్వర్, ఖండ ధర్మయాగరణ సంయోజక్, స్వయం సేవకులు పాల్గొన్నారు.



# దుర్గామాత సన్నిధిలో అన్న ప్రసాద వితరణ



పాలకుర్తి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రంలోని శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అమ్మవారు శ్రీ మహా దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా అమ్మవారి మండపం వద్ద మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మహా అన్నప్రసాద్ కి ధర్మ దాత గంగు జ్యోతి, శ్రవణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా అన్నప్రసాద శ్రవణ్ కుమార్ శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిధంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి నెల అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈకార్యక్రమంలో క్రాంతి యూత్ అధ్యక్షుడు బొద్దున సందీప్,ప్రధాన కార్యదర్శి గజ్జి సంతోష్ కుమార్, సభ్యులు గజ్జల్లి వెంకటేశ్వర్లు,బండి యాకన్న, నంగునూరి మహేష్, బండి కిరణ్,బండి మధు, కమ్మగాని సుధాకర్, పెనుగొండ సోమేశ్వర్, పెండ్లి శోభన్ బాబు,బెల్లి దిలీప్, కమ్మగాని భాను,అక్కినపల్లి ప్రవీణ్, కమ్మగాని శ్రవణ్ కుమార్, చిలుక మారి శివప్రసాద్, అనుముల నరేష్ రావు, ముత్యోజు రాము, కమ్మగాని ఉమామహేష్, చిలువేరు గజేందర్, కత్తుల ఆంజనేయులు,సలెంద్ర శంకర్, చిట్యాల మధు, చిట్యాల యాకేష్,చిట్యాల సాయి,బచ్చు శ్రీకాంత్ మరియు భక్తులు పాల్గొన్నారు.



# సిద్ధధాత్రి అలంకరణలో దుర్గామాత

## - భక్తుల శరణు శరణు నినాదాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం



ఆత్మకూరు సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గ నవరాత్రి ఉత్సవాలు ధార్మికంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అమ్మవారిని 'సిద్ధ ధాత్రి' అవతారంలో భక్తులు అద్భుతంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పండుగ సీజన్ మద్యంలో కల్తీ

## - బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ ఆరోపణ



బచ్చన్నపేట సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): బచ్చన్నపేట మండలంలో ఉన్న మూడు వైన్స్ లలో దసరా పండుగ సందర్భంగా అధికారులు ఎవరు వస్తారని ఇష్టం వచ్చినట్లుగా కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ ఆరోపించారు. అట్టి మద్యం సేవించి అనారోగ్యం పాలై మృతి చెందే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. రేపటి రోజు సాయంత్రం వరకు కొన్ని లక్షల మద్యం అమ్మకం జరుగుతుందని ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి కట్టడి చేయాలని అన్నారు. అధికారులకు సమాచారం అందిస్తే టెండర్ల విషయంలో బిజీగా ఉన్నామని సమాధానం చెప్తున్నారని, బుధవారం రోజు అధికారులు విచారణ చేపడితే కల్తీ మద్యం ను కట్టడి చేయొచ్చని తెలియజేశారు. మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజలు మద్యం విషయంలో జాగ్రత్త వహించాలని ,కల్తీ మద్యం సేవించవద్దని కోరారు.

# కాంగ్రెస్ సేవాదళ్ జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్



హనుమకొండ, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ ఆధ్వర్యంలో మంగళవారం జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు ప్రతినెల చివరి మంగళవారం రోజున జెండా పండుగ హనుమకొండ బాల సముద్రం నందు నిర్వహించారు. జెండాను జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ముందుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బొచ్చు చందర్ కోరారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సోమయ్య, రాష్ట్ర సేవాదళ్ ఇన్స్పెక్టర్ పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు నిట్టె బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు హనుమాహ్, జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పశ్చిమ నియోజవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, పెద్దమ్మ గడ్డ మాజీ కార్పొరేటర్ హన్మకొండ రాజేందర్, పరకాల బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పల్లి రామస్వామి, పరకాల మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ధూమాల కిషోర్, బొచ్చు అనిల్, బొచ్చు రాజు, శ్రీధర్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గామాత సన్నిధిలో వైభవంగా "చండీహోమం"



పాలకుర్తి సెప్టెంబర్ 30మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో గుడివాడ విగ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ దుర్గామాత అమ్మవారి మండపంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ( తొమ్మిదవ రోజు) మంగళవారం అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో ' మహాచండీ హోమం' ను వేద మంత్రోచ్ఛరణలకి మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ చండీ హోమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, నైవేద్యాలు సమర్పించి. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు మహా దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ దంపతులు, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్ దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదిశక్తి పరాశక్తి అయిన దుర్గామాత అవతారంలో అమ్మవారు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలో అంబేద్కర్ నగర్లో 14 వార్డ్ భక్తి శ్రద్ధలతో పూజించే భక్తులు ఉత్సవాల్లో భాగంగా జీవన్ గ్రీన్ హెవెన్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ దంపతులు మండపం వద్ద అన్నదాన కార్యక్రమానికి 5000 రూపాయలు అందజేసినారు ఆదర్శ యూత్ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న వార్డు తాజా మాజీ కౌన్సిలర్ స్వరూప, మాజీ కౌన్సిలర్ పాండు నవీన్,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో చేరుకొని అమ్మవారిని మొక్కుకొని ధూప నైవేద్యాలు స్వీకరించినారు ఈ కార్యక్రమం శ్రీనివాస్ దేవిక దంపతులు,ఆదర్శ యూత్ బొపిచేటి శ్రీనివాస్, వెంకటేష్, బిక్షపతి, అశోక్, భానుచందర్ రెడ్డి, కిరణ్ ,సాయి కృష్ణ ,రాజు ,మహేష్, చందు, మనీ ,భాస్కర్ ,సతీష్, వెంకటేష్ ,అఖిల్ ,అనిల్ ,రాకేష్ ,కార్తీక్ ,సతీష్ ,కార్తీక్ ,భరత్ ,అనిల్ ,మధు రాజు, శ్రీకాంత్ ,శివ, వర్ధన్ ,కృష్ణ చైతన్య ,నందగోపాల్ ,సాదిక్ శివకుమార్ ,అజయ్ ,యశ్వంత్ అర్జున్ ,యూత్ వారు నిర్వహించినారు

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు

## - బతుకమ్మ గద్దెల వద్ద లైటింగ్ వసతి లోపించిన నీరుకుళ్ళ





ఆత్మకూరు సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలు మంగళవారం సద్దుల బతుకమ్మ సంబరాలతో అంబరంలా మారాయి. సంప్రదాయ దుస్తులు ధరించి అలరారిన మహిళలు పూల బతుకమ్మలను ఎత్తుకొని ఊరేగింపులు నిర్వహించగా, పాటలతో, నృత్యాలతో గ్రామ వీధులు ఒక్కసారై రంగుల వాతావరణాన్ని సృష్టించాయి నీరుకుళ్ళ పెంచికలపేట గ్రామాల్లో బతుకమ్మ పండుగ ఉత్సాహంగా సాగింది. మహిళలు బతుకమ్మ గద్దెల వద్ద చేరి రంగురంగుల పూల బతుకమ్మలను పేర్చి ఘన పూజలు నిర్వహించారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ పాల్గొనడంతో పల్లె వాతావరణం పండుగ సంతోషంతో కళ కళలాడింది. సామూహిక బతుకమ్మ వేడుకల్లో సౌభ్రాతృత్వ భావం ప్రతిబింబించింది. మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ పెద్దమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంలో ఆత్మకూర్ సిఐ సంతోష్ కుమార్ తన సిబ్బందితో వచ్చి బందోబస్తు నిర్వహించారు కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచులు, స్థానిక నాయకులు, ప్రజలు, పిల్లలు, యువత తరలి వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలకు ప్రజా ప్రతినిధులు, యువకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అంధకారంలో నీరుకుళ్ళ గ్రామ బతుకమ్మ వేడుకలునీరుకుళ్ళ గ్రామంలో లైటింగ్ వసతి కల్పించని నీరుకుళ్ళ గ్రామ బతుకమ్మ పండుగ నిర్వాహకులు చోద్యం చూస్తున్న అధికారులు చీకటిలో ఆడపడుచులు ఇబ్బందుల పాలైనారు .



# కేసముద్రంకు పోలీస్ సర్కిల్ కార్యాలయం మంజూరు

## – అభివృద్ధి ప్రధాతలకు క్షీరాభిషేకం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం,సెప్టెంబర్ 30: కేసముద్రంకు పోలీస్ సర్కిల్ కార్యాలయం మంజూరైన సందర్భంగా మంగళవారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి పోలీస్ సర్కిల్ కార్యాలయం మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ చిత్రపటాలకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పార్టీ నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్,జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారు దయాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు,ఓలం రమేష్, ఎండీ ఆయూబ్ ఖాన్,మాజీ సర్పంచులు ముదిగిరి సాంబయ్య, భూక్య శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,ఓలం కృష్ణమూర్తి, మాజీ ఉప సర్పంచులు పోలేపాక నాగరాజు, బానోత్ వెంకన్న, మహమ్మద్ రఫీ, కొండ సురేష్,సామ సుధాకర్, మాజీ వార్డు మెంబర్ బాలు నాయక్, తరాల వీరేష్ యాదవ్, షేక్ ముజ్జు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షు లు అల్లం గణేష్,పోకల శ్రీనివాస్,ఎండీ తాజోదీన్, ఎండీ రషీద్ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్, వెలిశాల కమల్,నయీం,పరకాల కుమార్, మూల భూలోక్ రెడ్డి,అల్లం నిరంజన్, నరేష్, బనిశెట్టి వెంకటేష్, చెడుపల్లి ఎలందేర్, బోడ విక్కి,ప్రభు, ఆంగోత్ బాల,మామిడిశెట్టి మల్లయ్య, ఉప్పలయ్య, ఉప్పునూతల శ్రీను,తోట అఖిల్,కొట్టే రాకేష్, బధ్య ,పాల ముకేష్,హరి కృష్ణ, ఎండీ సమీర్, అభి, కొల్లూరు శ్రీనివాస్, దుష్యంత్, నేతాజీ, దీపక్, బాలు,తోట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# సతీష్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్





హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు కుమారుడు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండ హంటర్ రోడ్ లోని వారి ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా కలిశారు. పూల మొక్క అందించి కలకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్ మేకల బాబురావు, నాయకులు పులిరజినీకాంత్, బుద్ధవెంకన్న, పోలపెల్లి రామ్మూర్తి పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హసన్పర్తి, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): స్నేహబంధం ఎంతో విలువైనదని, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు వివిధ స్థాయిలో స్థిరపడినప్పటికీ తమ స్నేహ బంధాన్ని కొనసాగించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్ అన్నారు. మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న ఏర్పడిన జాతీయ సేవా పథకం వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల సెమినార్ హాల్లో జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ కే.డీ.సీ అధ్యాపకుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎన్ఎస్ఎస్ అధికారి కె.సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. తాను మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు పొందాయన్నారు.ముఖ్యంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గుర్తింపు తెచ్చుకొని, సినీ ,టీవీ ప్రభుత్వ రంగంలో పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ప్రత్యేక అతిథిగా జబర్దస్త్ రాజమౌళి ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన జబర్దస్త్ ఫేం డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ.. తాను మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివేటప్పుడు ఎన్.ఎస్.ఎస్ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం వచ్చిందని తానీ స్థాయికి చేరుకోవడానికి ఎన్.ఎస్.ఎస్ వేదిక దోహద పడిందన్నారు. రాజమౌళి తనదైన శైలిలో పేరడీ పాటలతో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో కె.డి.సి,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సీతారాం శ్రీనివాస్ ప్రముఖ గాయకులు మానుకోట ప్రసాద్, మావూరి మల్లేష్ ,బండ వెంకన్న ,డిజిటల్ మీడియా ఐ డ్రీమ్ కోఆర్డినేటర్ .ప్రవీణ్,రమ,సంధ్య ,స్వప్న,శారద, ఝాన్సీ, దీప్తి, ఐలేష్ ,భరత్ ,కళా రమేష్ తదితరులు తమ సహచర ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో అనుభవాలను పంచుకున్నారు. ఎన్ఎస్-ఎస్ తమకు మధురానుభూతిని పంచిందన్నారు.

# అటు దసరా పండుగ ఇటు ఎన్నికల చర్చలు

**– రిజర్వేషన్లు అనుకూలించలేనివారు అనుచరులకు టికెట్లు ప్రయత్నం**

**– ఖర్చులు పెట్టాలా వద్ద ఎన్నికలు జరుగుతాయా జరిగాయ అని పోటీ చేయాలని భావిస్తున్న అభ్యర్థులు**



నడికుడ సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య : ప్రతి సంవత్సరం దసరా బతుకమ్మ పండుగ వచ్చింది అంటే గ్రామాల్లో సందడి జరుగుతుంది. ఈ సంవత్సరం ఒకవైపు అకాల వర్షాలు పంటలు నష్టపోయిన వేళ ఎన్నికలు సర్పంచ్ ఎంపీటీసీ వార్డ్ మెంబర్ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ప్రయత్నాలు చేసి గ్రామాల వారీగా సర్పంచ్ ఎంపీటీసీ వార్డ్ మెంబర్లు సైతం రిజర్వేషన్లు ప్రకటించారు. ఇప్పటివరకు గ్రామాలలో బడా నాయకుడు అయిన వారికి అధికారులు ప్రకటించిన రిజర్వేషన్లతో పోటీ చేసేందుకు అవకాశం లేకపోవడంతో వారికి నమ్మకమైన వారిని అనుచరులను బరిలోకి దించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ బారసా బిజెపి గ్రామాల వారిగా రిజర్వేషన్ల తో అభ్యర్థులు ఎవరైతే బాగుంటారని అంతర్గతంగా సర్వే నిర్వహిస్తున్నట్లు సమాచారం. నడికుడ మండలంలోని ప్రధాన గ్రామాలైన నడికుడ రాయపర్తి చర్ల పెల్లి వరికోల్ గ్రామాలలో ఇప్పటివరకు బరిలోకి నిలవాలని భావిస్తున్న నాయకులకు అధికారులు ప్రకటించిన రిజర్వేషన్లలో పోటీ చేసేందుకు అవకాశం లేకపోవడం నాయకులను కంగు తినిపిస్తుంది. పరకాల ఎమ్మెల్యే రేవురు ప్రకాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చల ధర్మారెడ్డి ప్రధాన అనుచరులుగా భావిస్తున్న నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది తమ సత్తా చాటాలని ఇప్పటివరకు అనుకున్న రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. గ్రామాలలో దసరా సందర్భంగా పెద్ద ఎత్తున మద్యం మాంసం అమ్మకాలు జరుగుతాయి. అయితే బరిలో నిలవాలని భావిస్తున్న అభ్యర్థులు దసరా సందర్భంగా ప్రజలకు కానుకలు అందించాల వద్ద అనే అంతర్ మదనం తెలుస్తుంది. ఒకవైపు అధికారులు ఎన్నికల సక్రమంగా జరుగుతాయని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తుండగా ఈనెల 8వ తారీఖున హైకోర్టులో స్థానిక సంస్థలకు సంబంధించి విచారణ జరిగే అవకాశం ఉన్నట్టు రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తుంది ఒకవేళ ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయినట్లైతే దసరా సందర్భంగా చేసిన ఖర్చులు అక్కరకు రాకుండా పోతాయని పలువురు రాజకీయ నేతలు ఆందోళన చెందుతున్నట్టు సమాచారం. కాగా ఇప్పటికే నడికుడ మండలంలోని పలు గ్రామాల్లో రిజర్వేషన్ల కు అనుకూలంగా ఉన్నటువంటి నాయకులు తాము ఎలాగైనా బరిలోకి నిలవాలని భావిస్తూ అందుకు సంబంధించి తనకు సహకరించాలని గ్రామాలలో ఇప్పుడే సమాచారం సేకరిస్తూ తమకు అవకాశాలు ఏ విధంగా ఉంటాయని విధంగా ప్రజల సలహాలు తీసుకుంటున్నట్టు సమాచారం. తెలంగాణలో అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మ దసరా ఏర్పాట్లలో గ్రామస్తులు ఉండగా ఇదే సమయంలో ఎన్నికలు నిర్వహించే సమయం వరకు అతిపెద్ద పండుగ ఏది లేకపోవడం పండుగ సందర్భంగా ఓటర్లనుమంచిగా చేసుకునేందుకు కొందరు నేతలు ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో పాటు తమ అనుచరులకు విందు ఏర్పాటు చేస్తూ తనకు గెలుపు అవకాశాలు ఏ విధంగా ఉంటాయని ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇప్పటివరకు రాజకీయాల్లో వివిధ పార్టీలలో క్రియేషన్ గా పనిచేస్తున్న నేతలు ఎన్నికల్లో నిలబడ్డట్లయితే ఎంత ఖర్చు చేయవలసి వస్తుందని ప్రణాళికలు నిమగ్నం అవుతున్నట్టు సమాచారం. రిజర్వేషన్లు ప్రకటించడంతో అందుకు అనుకూలమైన నాయకులు తమకు పోటీ చేసేందుకు అవకాశాలు కల్పించాలని తమకు పరిచయమున్న నేతల ద్వారా అగ్ర నేతల దృష్టికి తీసుకొని వెళ్లే ప్రయత్నంలో ఉన్నట్టు సమాచారం.

# మహా రుద్రయాగ కమిటీని సన్మానించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా



పరకాల, సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య, పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస మహా రుద్రయాగ మహోత్సవం ఏర్పాటు చేయగా మంగళవారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ను హనుమకొండలోని వారి నివాసంలో మహా రుద్ర యాగ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. తనను కలిసిన మహా రుద్ర యాగ కమిటీని సోదా రామకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారుద్ర యాగానికి నా వంతు సహకారాలు అందిస్తానని, యాగానికి కావలసిన సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మహా రుద్ర యాగ కమిటీ సభ్యులు కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, ఎర్రం లక్ష్మణ్, పిట్ట వీరస్వామి, పంచగిరి శ్యామ్, గందె రవి, ఆలయ డైరెక్టర్ తోట రవి తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్యం కావాలంటే శ్రమదానం చేద్దాం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 30 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలో డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆదేశానుసారం స్వచ్ఛత ఈ సేవ 2025 పక్షోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న నేపథ్యంలో టీజీపీ మెయిన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ 2025 కార్యక్రమం లోని భాగంగా ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా చమన్ పార్క్ లో శ్రమదానం ద్వారా పరిసరాలను డోజర్ ద్వారా శుభ్రం చేసి పిచ్చి చెట్లను తొలగించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి టీజీబీ బ్యాంక్ మేనేజర్ కె వినోద్ కుమార్ హబ్ మేనగ్గర్ జి ప్రశాంత్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ భరత్ కుమార్ సి ఎఫ్ ఎల్ స్టాఫ్ అనిల్ గౌడ్ తదితరులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేసి దేశాన్ని క్లీన్ ఇండియా గా తీర్చిదిద్దాలని లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి కోరినారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నీరుకుళ్ళ, పెంచికలపేట సద్దుల బతుకమ్మ వేడుకలు

**– వేడుకల్లో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**







ఆత్మకూరు సెప్టెంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం నిరుకుళ్ళ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపి ఉత్తమ బతుకమ్మల మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం దుర్గామాతను దర్శించుకొని కోలాటం మహిళలకు కూడా ట్రస్టు ద్వారా చీరలను పంపిణీ చేశారు. అక్కడి నుండి పెంచికలపేట గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియచేశారు.